క్లుప్తంగా

సేవా దృక్పథంతో పనిచేయాలి



వలంటీర్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఎంపీపీ పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: వలంటీర్లు రాజకీయాలకు అతీతంగా సేవా దృక్పథంతో పనిచేయాలని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఎంపికైన వలంటీర్లకు నియామక పత్రాలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా వలంటీర్లు విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.రామారావు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు, బుడత ప్రకాశరావు, జేసీఎస్ ఆశి పురుషోత్తమరెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, ఉప్పాడ రాజారెడ్డి, లోపింటి దీనబందురెడ్డి, జోగల దిలీప్ యాదవ్, చల్లా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ ప్రతిష్ట



స్వామివారిని దర్శించుకుంటున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి తదితరులు

కంచిలి: మండలంలోని తలతంపర పంచాయతీ పరిధి ప్రధానపుట్టుగ గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రతిష్ఠోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా స్వామివారిని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సర్పంచ్ జగబంధు దొళాయి, ఎంపీటీసీ సభ్యుడు బృందావన సాహు తదితరులు గురువారం దర్శించుకున్నారు. కార్యక్రమంలో కవిటి మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు కడియాల ప్రకాశ్, కవిటి పీఏసీఎస్ చైర్మన్ దేవరాజ్‌సాహు, మాజీ ఎంపీపీ పీఎం తిలక్ తదితరులు పాల్గొన్నారు.

సత్తాచాటిన గురుకుల విద్యార్థులు



క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

వజ్రపుకొత్తూరు రూరల్: గత మూడు రోజుల పాటు సింహాచలంలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో మండలంలోని అక్కుపల్లిలో ఉన్న మత్స్యకార గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీల్లో పాఠశాల తరుపున విద్యార్థులు జె.కార్తీక్, టి.చిరంజీవి, ఎస్.ఆకాశ్, బి.ఆర్యాకృష్ణ, జె.మోహన్‌రావు, జె.భావనీ ప్రసాద్‌లు పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ పాపారావుతో పాటు ఉపాధ్యాయులు గురువారం అభినందించారు.

వైఎస్సార్ బీమా అందజేత



బీమా అందజేస్తున్న సర్పంచ్ తవిటయ్య తదితరులు

టెక్కలి: మండలంలోని చాకిపల్లి గ్రామానికి చెందిన కింజరాపు సుగ్రీవుడు ఇటీవల మృతి చెందాడు. దీంతో అతని భార్య దమయంతికి మంజూరైన వైఎస్సార్ బీమా సాయాన్ని సర్పంచ్ వి.తవిటయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు పి.శ్రీనివాస్ తదితరులు గురువారం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చంద్రారావు, రమేష్, వెల్ఫేర్ సహాయకుడు లోకేశ్వరరావు, వలంటీర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించాలి'



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎన్.రమేష్‌కు వినతిపత్రం గురువారం అందజేశారు. కొత్త హాజరు విధానాన్ని రద్దు చేయడంతో పాటు మిగిలిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రమేష్ పట్నాయక్, సీఐటీయూ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రాజధాని ప్రకటనపై హర్షం

సంతబొమ్మాళి: విశాఖపట్నం పరిపాలన రాజధానిగా ఉంటుందని, తాను అక్కడి నుంచే పరిపాలన సాగిస్తానని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటనపై వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళ అధ్యక్షురాలు చింతాడ మంజు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సీఎం ప్రకటనతో ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాంత ఓట్లతో గెలిచిన అచ్చెన్నాయుడు అమరావతికి మద్దతు తెలపడం దారుణమన్నారు. అతడిని ప్రజలు త్వరలోనే తరిమికొడతారని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చిన్నారికి పౌష్టికాహారం తినిపిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- జిల్లుండలో గడప గడపకూ మన ప్రభుత్వం

మందస: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని జిల్లుండ పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతీ కుటుంబానికి నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ఇదివరకు డిమిరియా గ్రామం నుంచి ఎంపీపీలుగా కొంతమంది ఎన్నికైనప్పటికీ డిమిరియా, జిల్లుండలకు కనీసం రోడ్డు వేయించలేదన్నారు. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రహదారులు, మంచినీటి సౌకర్యంతో పాటు సునాముది గెడ్డకు రక్షణ గోడ నిర్మించుకోగలిగామని తెలియజేశారు. ప్రధాన సమస్యలు తీర్చాకే ఓట్లు అడగడానికి వస్తామన్నారు. సాంకేతిక కారణాలతో ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే సమస్యను సరిచేసి అందజేస్తామని పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ ప్రసాద్ మాట్లాడుతూ ఎంపీటీసీగా నాలుగేళ్లలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి గత మూడేళ్లుగా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ కొర్రాయి అప్పలమ్మ, నక్క విశ్వనాథం, కొంటేనా తిరుపతి, కుప్పాయి సూర్యనారాయణ, పలాస కృష్ణారావు, కొల్లి తిరుపతి, కొర్రాయి కుసుమలతో పాటు 50 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి అప్పలరాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతాడ శ్రీకావ్య, ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ కొర్నాని ఆదినారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, తహసీల్దార్ బడే పాపారావు, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, ఏఈలు కణితి కృష్ణారావు, గార రామ్మోహనరావు, ఈవోపీఆర్డీ ఐవీ రమణ, పశు వైద్యాధికారి డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిష్టు బాపూజీ, గిన్ని తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు గేదెల పద్మనాభం, సేనాపతి దివ్య, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, గుసిరి వెంకటరావు, డొక్కరి పాపారావు, కొంటేన ప్రసాద్, సర్తి జయరాం, వడిశ కాళిదాసు, డొక్కరి దండాసి, కొల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవ్వా.. పథకాలు అందుతున్నాయా



జిల్లుండ గ్రామంలో గడగ గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కుణితి మాలమ్మ అనే వృద్ధురాలితో మంత్రి సీదిరి అప్పలరాజు కాసేపు కూర్చొని మాట్లాడారు. వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. రేషన్ బియ్యం వస్తోందా.. పింఛన్ ఇస్తున్నారా అని ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయని, పనితీరు బాగుందని ఆమె బదులిచ్చారు. – మందస

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు



కోటబొమ్మాళి: అన్నదాన కార్యక్రమంలో గరిటె తిప్పుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- మూలపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం

కోటబొమ్మాళి: అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లఖందిడ్డి 2 సచివాలయం పరిధిలోని మూలపేట గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత మూడున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. గ్రామంలో శ్రీరామ మందిరం వద్ద అన్నదాన కార్యక్రమంలో కాసేపు గరిటె తిప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చాణిక్య, వీఆర్వో సూర్యనారాయణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై.జ్యోషితారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, మండల కో–ఆప్షన్ సభ్యుడు షేక్ రంజాన్‌రాజు, ఎంపీటీసీ చుక్క లోకనాథం, సర్పంచ్‌లు బమ్మిడి గణపతి, నూక సత్యరాజ్, కాల్ల సంజీవరావు, సుంకరి జనార్దన, బొడ్డు వెంకటరమణ, బలగ సూర్యరావు, మొజ్జాడ శ్రీనివాసరావు, కవిటి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజలకు తెలియజేయండి

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు తీసుకోవాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని జియ్యన్నపేటలో కొత్తపల్లి, దంత, కురుడు, కిష్టుపురం, మహాసాహెబ్‌పేట, చీపుర్లపాడు సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, ఎంపీటీసీ చుక్క లోకనాథం, సర్పంచ్‌లు నూక సత్యరాజ్, సుంకరి జనార్దన, గొండు చాందిని, బొడ్డు వెంకటరమణ, బొడ్డు అప్పన్న, అల్లు కల్యాణి, బలగ సూర్యారావు, మొజ్జాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి

సంతబొమ్మాళి: రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గానికి వివిధ సంక్షేమ పథకాలు ద్వారా ఇప్పటివరకు రూ.1,026 కోట్లు అందించామని, రానున్న 15 నెలల్లో మరో రూ.400 కోట్లు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, సర్పంచ్ కె.లక్ష్మి, మండల సచివాలయ కన్వీనర్ ఎం.భాస్కరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.సతీష్, ఎస్.భీమారావు, పి.రామకృష్ణ, ఎం.అప్పారావు, ఎన్ని మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ సర్టిఫికెట్లు జారీచేస్తే కేసులు పెడతాం'



తహసీల్దార్‌కు ఫిర్యాదు అందజేస్తున్న ఆదివాసీ సంఘ నేతలు

కవిటి: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అక్రమంగా ఎస్టీ సర్టిఫికెట్లను అగ్రకులాలకు చెందిన బెంతొరియాలకు జారీచేస్తే, సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు పెడతామని ఆదివాసీ సంఘాల గిరిజన నేతలు తెలియజేశారు. ఈ మేరకు కవిటిలో తహసీల్దార్ రాచర్ల అప్పలరాజును గురువారం కలిసి ఫిర్యాదు చేశారు. న్యాయస్థానం ఆదేశాల ప్రకారం వారికి ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వడం సాధ్యపడదని తెలిసినా, ఇటీవల ఒకరికీ ఎలా మంజూరు చేశారని ప్రశ్నించారు. తాజాగా ఒకరికి మంజూరు చేసిన ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యర్రరాజారావు, ఆదివాసీ గిరిజన చైతన్య వేదిక జిల్లా కన్వీనర్ సాలాసన షణ్ముఖరావు, జేఏసీ కోశాధికారి జన్ని సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం వేంకటేశ్వరుని కల్యాణం



వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కవిటి: మండలంలోని లోళ్లపుట్టుగలో వేంకటేశ్వర స్వామి తిరు కల్యాణోత్సవాల్లో భాగంగా చివరిరోజు గురువారం స్వామివారి కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక అర్చకస్వాములు అప్పలరాజు స్వామి బృందం నేతృత్వంలో వేడుకలను చేపట్టారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం విజయవాడ ఆలిండియా రేడియో ఏ గ్రేడ్ ఆర్టిస్ట్ మోదుమూడి సుధాకర్ సంగీత గాత్ర కచేరీ ఆద్యంతం అలరించింది.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



బారువ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బోర్డులు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

సోంపేట: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బారువ ఎస్‌ఐ వి.సత్యనారాయణ సూచించారు. స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. బారువ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొర్లాం బాలకృష్ణా జూనియర్ కళాశాల ఆవరణల్లో బోర్డులు ఏర్పాటు చేశారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని హెచ్చరించారు. ఉన్నత లక్ష్యాలకు ఉత్తమ బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా పనులు చేపట్టాలి



సామాజిక తనిఖీ ప్రజావేదికలో అధికారులు

పలాస: గ్రామాల్లో ఉపాధి పనులను పక్కాగా చేపట్టాలని జిల్లా ఉపాధి హామీ పథకం హెచ్‌ఆర్ మేనేజర్ శ్రావణ్ స్పష్టం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ వేదిక సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల్లో అవకతవకలు జరగకూడదన్నారు. ఎం.బుక్ నిర్వహణ పక్కాగా ఉండాలని సూచించారు. చాలా గ్రామాల్లో ఎం.బుక్‌ను సరిగా నిర్వహించడం లేదని, హాజరులో తప్పులు ఉన్నాయని పేర్కొన్నారు. తప్పులు జరగడానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.రమేష్ నాయుడు, టెక్కలి డివిజన్ ఏపీడీ మురళీకృష్ణ, జిల్లా విజిలెన్స్ అధికారి లవరాజు, పలాస క్లస్టర్ ఏపీడీ అమ్మినాయుడు, పంచాయితీ రాజ్ డీఈ రవి తదితరులు పాల్గొన్నారు.

గొర్లె నాగేశ్వరరావుకు సత్కారం



నాగేశ్వరరావును సత్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస మండలం లొద్దపద్ర ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొర్లె నాగేశ్వరరావును విశాఖపట్నంలో సత్కరించారు. దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ అనుబంధ సంస్థ విశాఖరత్న కళాపరిషత్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు నాటకోత్సవాల కమిటీ నిర్వహించిన కవితల పోటీల్లో ఆయన కవితకు ప్రశంసలు దక్కాయి. దీంతో జిల్లా పౌర గ్రంథాలయంలో సన్మానించారు.

అర్హులందరికీ ఉపాధి పనులు



మస్తర్లు పరిశీలిస్తున్న ఎంపీడీవో రామారావు

ఇచ్ఛాపురం రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని ఎంపీడీవో కె.రామారావు సూచించారు. మండలంలోని తేలుకుంచిలో జరుగుతున్న ఉపాధి పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మస్తర్లు తనిఖీ చేశారు. అనంతరం కొళిగాంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామ సచివాలయం పరిశీలించారు.

గడప గడపకూ మన ప్రభుత్వం నేడు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 12వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాలరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమవ్వనున్న కార్యక్రమంలో మంత్రి సీదిరి అప్పలరాజు ప్రజల సమస్యలు తెలుసుకోనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



పెన్షన్ అందజేస్తున్న వలంటీర్ గోపి

కవిటి: మండలంలోని కొజ్జిరియా పంచాయతీ మాజీ సర్పంచ్ ఢిల్లేష్‌రెడ్డి అనారోగ్యంతో శ్రీకాకుళం జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో అతనికి ఈనెల అందించాల్సిన పెన్షన్‌ను వైఎస్సార్‌సీపీ నేత ఉప్పాడ పద్మనాభంతో కలిసి గ్రామ వలంటీర్ యు.గోపి ఆస్పత్రికి వెళ్లి గురువారం అందజేశారు. దీంతో అతను హర్షం వ్యక్తం చేశారు.

కళ్లద్దాల పంపిణీ



కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మందస: మండలంలో కంటి సమస్యలతో బాధ పడుతున్న ప్రజలకు వికాస తరంగిణి ఆధ్వర్యంలో గాయత్రి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొర్ల కన్నారావు, మాజీ ఎంపీపీ కొర్ల కవిత ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించారు. ఇటీవల నిర్వహించిన వైద్య శిబిరంలో దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించారు. వీరికి గురువారం ఆపరేషన్లు చేయించారు. హరిపురంలో జరిగిన కార్యక్రమంలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్పు వెంకటేశం, ప్రధాన మన్మథరావు, రౌతు చిరంజీవరావు, కొంచాడ సురేష్‌కుమార్, సీపాన కరుణాకర్, జగదీష్ పండా పాల్గొన్నారు.

ధాన్యం బస్తాలు దగ్ధం



మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

పలాస/కాశీబుగ్గ: పలాస మండలం కిష్టుపురం గ్రామానికి చెందిన బి.రామకృష్ణ ధాన్యం బస్తాలు గురువారం దగ్ధమయ్యాయి. లక్ష్మీపురం టోల్ గేట్ సమీపంలో ఉన్న తన సొంత పొలంలో పండించిన పంటను నూర్పు చేసి 30 బస్తాలను అమ్మకానికి సిద్ధం చేశారు. అయితే పొలంలో చెత్త ఎక్కువగా ఉందని నిప్పు పెట్టారు. దీంతో పొలంలో ఉన్న చెత్త కాలుతూ కొన్ని నిప్పు రవ్వలు ధాన్యం బస్తాలపై పడడంతో ధాన్యం బస్తాలు దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న రైతు అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది తక్షణమే వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో సుమారు 16 బస్తాల ధాన్యం దగ్ధమయ్యాయని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనను ఆదుకోవాలని కోరుతున్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ



నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: వివాహం అంటే సరదాలు, సందడి ఉంటాయి. అదే సమయంలో సామాజిక బాధ్యతను సైతం గుర్తు చేసుకున్నారు పలాస మండలం బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన నవ దంపతులు. గత నెల 26వ తేదీన జరిగిన వివాహం సందర్భంగా నూతన దంపతులు పట్నాన వంశీకృష్ణ, ధనలక్ష్మిలు గ్రామానికి చెందిన నిరుపేదరాలు తుంగాన జయలక్ష్మికి నెలకు సరిపడ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో వాళ్ల స్నేహితులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి



ప్రచారం నిర్వహిస్తున్న సీపీఐ ఎంఎల్ నాయకులు

కాశీబుగ్గ: ఈనెల 15 నుంచి పాట్నాలో జరిగే సీపీఐ ఎంఎల్ 11వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో గురువారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మద్దిల మల్లేశ్వరరావు, జిల్లా సెక్రటరీ తామాడ సన్యాసిరావు, జిల్లా రైతాంగ నాయకులు మద్దిల రామారావు, పిన్నింటి నాగేశ్వరరెడ్డి, దుష్యంత్, ఈశ్వరమ్మ, దాలమ్మ, జగదీష్, రామకృష్ణ, పాపయ్య, తవిటయ్య, మల్లేశ్వరరావు, చిన్న, అప్పారావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్‌ధారణ తప్పనిసరి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

టెక్కలి: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు. ఈ మేరకు ఎస్‌ఐ ఎల్.రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాగాంధీ జంక్షన్‌లో గురువారం ర్యాలీ నిర్వహించి, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలు కాపాడుకోవచ్చారు. రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

సంక్షిప్తంగా..

అవగాహన పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ రాము

కవిటి: ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్‌ఐ కె.రాము సూచించారు. ఈ మేరకు మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం, మోటారు వాహనాల చట్టం, రహదారి భద్రత చట్టాలను వివరించారు.

మెడికల్ షాపుల్లో తనిఖీలు

ఇచ్ఛాపురం: పట్టణంలోని పలు మెడికల్ షాపుల్లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కె.కల్యాణి గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డాక్టర్ల సూచనల మేరకు మాత్రమే మందులు విక్రయించాలని స్పష్టం చేశారు. ఉద్దానం ప్రాంతాలైన పలాస, సోంపేట, కవిటి, ఇచ్ఛాపురం మండలాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆమెతో పాటు సిబ్బంది ఎస్.శ్యామ్‌సుందర్ ఉన్నారు.

సమీక్ష సమావేశం నేడు

ఇచ్ఛాపురం రూరల్: పట్టణంలోని వైఎస్సార్ కల్యాణ మండపంలో మండలంలోని కేదారిపురం, బాలకృష్ణాపురం, మండపల్లి, తేలుకుంచి, బిర్లంగి, కీర్తిపురం, కొలిగాం, అరకభద్ర గ్రామ సచివాలయాల పరిధిలో ఉండే గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లతో శుక్రవారం ఉదయం సమీక్ష నిర్వహించనున్నట్లు జేసీఎస్ ఆశి పురుషోత్తమరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే రెండో పూట లొద్దపుట్టి, తులసిగాం, ధర్మపురం కొఠారీ, ఈదుపురం–1, 2, కేశుపురం, బూర్జపాడు గ్రామ సచివాలయాల పరిధిలో క్రియాశీలక బాధ్యతలపై సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలియజేశారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

వజ్రపుకొత్తూరు: మండలంలో వజ్రపుకొత్తూరు సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 కేవీ విద్యుత్ లైన్‌లో మరమ్మతులు చేపట్టనుండడంతో శుక్రవారం ఉదయం 8.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కంచిలి: మండల కేంద్రం కంచిలి, మఠంసరియాపల్లిలోని విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మతులు, నిర్వహణ పనులు చేపట్టనున్న దృష్ట్యా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని టెక్కలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాజశేఖర్ తెలిపారు. వినియోగదారులంతా సహకరించాలని కోరారు.

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం మున్సిపాలిటీ, మండలం పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ గోవిందరావు తెలియజేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.